నిరుద్యోగులు నిరాశా నిస్పృహలకు లోను కాకుండా ఐక్య ఆందోళన, ప్రదర్శనలు జరపాలి

యువకులు భావినిర్దేశకులు. ఉజ్వల నవసమాజ నిర్మాతలు, భవిష్యత్తుపై మమతలు పెంచుకొని నవ్యవ్యవస్థ కోసమై కలలుగనే నవయుగ నిర్దేశకులు-కాని ..

వ్రణాలకి బద్ధమైన రెండు దశాబ్దాల స్వతంత్ర ప్రజాపరిపాలనలో వారి జీవితాలు నిట్టూర్పుల వలయాలు, సమస్యల సుడులు నేడు సంపద మేడలక్రింద దరిద్రపు నీడలను సృష్టించిన అసమగ్ర ఆర్థికవ్యవస్థ యువకుల జీవితాలనిండా నిరాశ నిట్టూర్పులను నింపింది సమానతలేని దగుల్బాజీ పెట్టుబడిదారీ ఆర్థికవిధానాలు పెంచిన నిరుద్యోగి సమస్య గుదిబండలా తగులుకొన్న యువకులలో అసంతృప్తి, నిరుత్సాహం, అసహనం అధిక మయ్యాయి. ఫలితంగా పెడదారిన నడిపించే దుష్టసక్తుల చేతులలో యీనాడు యువకులు చిక్కుకొనే ప్రమాదం ఏర్పడింది. యువకులలో ఏర్పడ్డ యీ అసంతృప్తిని అసరాగా చేసుకొని ప్రాంతీయ శేదాలను అసమానతను వాడుకొంటూ దౌర్జన్యాలను రేకెత్తించే 'శివసేన' లాంటి హింసా సంస్థలకు అవకాశం లభించింది ఇలాంటి నిరుద్యోగ సమస్య మూలాన్నే.

లంచాలు, రికమండేషన్‌లు

లంచమిప్పడం, రికమండేషన్ సంపాదించడమనే అర్హత ముందు కష్టపడి చదివి సాధించిన విద్యార్హతలు కొరకాకుండా పోతున్నాయి, పుచ్చుకొన్న డిగ్రీలు, సంపాదించిన జ్ఞానం అంతా వ్యర్థంగా భద్రంగా పెట్టెలలో పడివున్నాయి. జీవించడమనేదే పెద్దసమస్యగా తయారయింది. నాటి నాటికి పెరుగుతున్న నిరుద్యోగ తీవ్రత యువకులకు భయాందోళన కలిగిస్తుంది. భవిష్యత్ చీకటిగా కనిపిస్తోంది. ఏ యేటి కాయేడు నిరుద్యోగుల సంఖ్య పెరగడమే కాదుండా, రిట్రెంచ్ మెంట్, ఆటో మేషన్ లాంటి పద్ధతుల వలన ఉద్యోగులు గూడా నిరుద్యోగు లౌతున్నారు. మొన్నటి జూన్ వరకు రెండు కోట్లు దాటాయి నిరుద్యోగులు లెక్క కొచ్చారు. రిట్రెంచ్ మెంట్‌కు గురైన వాళ్ళెంతమంటే! వచ్చే జూన్ నాటికి యీ రిట్రెంచ్ అయిన ఉద్యోగులతో కల్పుకొని దాదాపు 2½ కోట్ల మంది నిరుద్యోగులు తయారౌతారు. ఇక నిరక్షరాస్యులైన లెక్కకురాని నిరుద్యోగులు. గ్రామసీమలందు నివసించే వనులు దొరకని వ్యవసాయ నిరుద్యోగులు మరెంతమందో!

సాంకేతిక రంగంలో

ఒక్క సాంకేతిక రంగాన్నే పరిశీలిస్తే నిరుద్యోగ తీవ్రత బాగా అర్థమవుతుంది, పట్టాలు పుచ్చుకొని ఉద్యోగాన్వేషణలోనున్న వారి సంఖ్యే 80 వేలు. ఇకపొదువు పేరుతో ఉద్యోగాలనుండి రిట్రెంచ్ కాబడిన ఇంజనీర్లుగూడా దాదాపు వేల సంఖ్యలలోనే వున్నారు.

పెట్టుబడిదారీ వ్యవస్థలో నిరుద్యోగ సమస్య గూడా మిగతా సమస్యల వలెనే పరిష్కరించడం అసాధ్యమని తోస్తుంది. ప్రపంచంలో అగ్రగామి ప్రజాస్వామ్య దేశమని పిలువబడుతున్న అమెరికాలో దాదాపు కోటిమంది నిరుద్యోగులున్నారు వీరే కాకుండా ఆటోమేషన్, రిట్రెంచ్ మెంట్ మెకానైజేషన్ వద్దతుల మూలాన సంవత్సరానికి లక్షల సంఖ్యలో ఉద్యోగం కోల్పోయే వారున్నారు

"సోషలిస్టు సమాజస్థాపనమే తమధ్యేయమని గొంతులుచించుకొనే నాయకులు యీ నిరుద్యోగ సమస్యను సోషలిస్టుదేశాలు ఏ విధంగా పరిష్కరిస్తారోచూచి అవిధానాలు చేపట్టవలసిన అవశ్యకతను గుర్తించరు

ఒకవైపు వేలసంఖ్యలో సాంకేతిక పట్టభద్రులు నిరుద్యోగంలో ఎడిపుండగా మన ప్రభుత్వం సాంకేతికపరిజ్ఞానం విదేశాలనుండి దిగుమతి చేసుకోవలసివస్తున్నదంటే ఏమనుకోవాలో అర్థంకాదు. "ఏటా ముప్పది కోట్ల రూపాయల విలువగల సాంకేతిక పరిజ్ఞానాన్ని మన అవసరాలకుగాను విదేశాలనుండి స్వీకరించవలసివస్తున్నదని మొన్ననే కేంద్ర మంత్రి వచ్చాలు నుడివారు. ఎంతటి శోచనీయమైన పరిస్థితి! నాగార్జునసాగర్ లాంటి బృహత్ ప్రాజెక్టులు అపారమైన ప్రకృతి సంపద, ఎన్నో విద్యుత్ ప్రాజెక్టులు వీటికి కావలసిన సాంకేతిక నిపుణులు విదేశాలనుండి రావాలి. ఇవ్వట యీ నిరుద్యోగులసంఖ్య నానాటికి పెరగాల్సిందే. ఈ నిరుద్యోగ

శ్రీ పొందూరు శారదాకృష్ణ

భయంమూలాన్నే భారతీయ విద్యావేత్తలు ఎంతో మంది విదేశాల్లోనే స్థిరపడి పోతున్నారు. శాస్త్రవిజ్ఞానంలో నోబెల్ బహుమానం పొందిన భారతీయ శాస్త్రవేత్త అయిన డా. ఖొరానా విదేశంలో స్థిరనివాసనే ఏర్పరచుకొన్నారంటే మనదేశపు దరిద్రనిరుద్యోగం వల్లనే.

ప్రభుత్వ దుస్సలహాలు!

సంపదల మధ్యనే దారిద్ర్యాన్ని సృష్టించే మన పెట్టుబడిదారీ నాయకులు యీ నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికిగల మార్గాలను వెతకరు. మార్గాన్ని ఎవరైనా సూచించినా దాన్ని అనుసరించే వివేకముంటే లేదు. ఇక మన రాష్ట్ర సంపదదోచే ప్రముఖ పారిశ్రామిక వేత్తలు మాత్రం నిరుద్యోగులకు మార్గం చూపిస్తారా ?!

ఉన్న ఉద్యోగాలనే ఊడబెరుకుతూంటే నిరుద్యోగి సమస్యలను ఎలా పరిష్కరించగలుగుతారు? అమధ్యన ఒక కేంద్ర మంత్రి గారు కాబోలు ఒక సలహా యిచ్చారు. "నిరుద్యోగులైన యింజనీర్లు గ్రామాలకు వెళ్ళి బంజరు భూములు సాగు చేసుకొమ్మని" ఎంత చక్కటి సలహా! అసలే దారిద్ర్యంతో అల్లాడుతూ భూస్వాముల దురాగతాలకు గురౌతూ బంజరు భూములను పంచిపెట్టమని కోరే పేద రైతులు నిరంతరం గ్రామాల్లో పెత్తనదారులు దోపిడీలకు లోనయ్యే సామాన్య వ్యవసాయ కార్మికులతో ఇంజనీర్లు పోటీకి దిగాలా?

ఏలాగో వడరాని పాట్లుపడి స్వయం సహాయ ఉద్యమంతో నిరుద్యోగ సమస్యను తీర్చడానికి కృషిచేస్తున్న నిరుద్యోగులకు సాయం చేయడంపోయి యిలాంటి సలహాల నిచ్చే ఈ నాయకులేనా నిరుద్యోగ తీవ్రతను నివారించకలిగేది?

ఏది ఎట్లయినా పెట్టుబడిదారీ వ్యవస్థ వున్నంతవరకు, ఈ దగుల్బాజీ ఆర్థిక విధానాలు కొనసాగినంతకాలం సాంఘిక దోపిడీలు చేయించే యీ అసమాన ఆర్థిక వ్యవస్థ తొలగేంతవరకూ నిరుద్యోగ సమస్య పరిష్కారంకాదు అంతవరకు నిరుద్యోగ విభాతభయంకర హస్తాలలో యువకులు నలుగవలసిందే (నా?)

యువకుల కర్తవ్యం

లెనిన్ చెప్పినట్లు ఇది పోరాటాలకు విలయమైన పెట్టుబడిదారీ వ్యవస్థ యొక్క అంత్యదశ. ఈ దశలో పెట్టుబడిదారీ వ్యవస్థకు సోషలిస్టు వ్యవస్థకు మధ్య సంఘర్షణ పోటీ అనివార్యం. సమ సమాజ నిర్మాణ పోరాటాల్లో యువకుల కర్తవ్యం ఎంతైనా వుంది. యువకుల నుద్దేశించి పీడిత ప్రజల ఆశాజ్యోతి లెనిన్ పలికిన పలుకు "ప్రియమైన యువకామ్రేడ్స్! ఉజ్జ్వలమైన జీవితం ప్రసాదించే వ్యవస్థకోసం మీ నవశక్తులు వినియోగించండేలా మీ కృషిని తీవ్రతరం చేయండి నూతన సమాజానికి మీరు వారసులు."

ఈ వలుకులు సర్వకాల సర్వావస్థల యందు యువకులను ఉత్తేజపరుస్తాయి. నవ చైతన్యాన్ని రేకెత్తిస్తాయి.

నిరుద్యోగానికి పరిష్కారాలు అన్వేషిస్తూనే సోషలిస్టు వ్యవస్థను నెలకొల్పడానికి పోరాటాన్ని నడపవలసిన కర్తవ్యం యీ నాటి యువకుల మీద వుంది. పార్టీల తేడాలు మరచిపోయి అందరూ ఐక్యంగా నిలబడి నిరుద్యోగ తీవ్రత ను సృష్టించిన అభివృద్ధి నిరోధకుల ప్రయత్నాలను త్రిప్పికొట్టాలి

ఆరోగ్యవంతమైన సలహానిచ్చే నాయకత్వంలో బలమైన ఐక్యతా ఉద్యమాన్ని నడుపవలసిన అవసరం చాలావుంది. ఆర్థిక రంగంలో అరాచకాలని సృష్టించేశక్తులను (వరి) మార్చి పాలకుల విధానాలను సాధ్యమైనంత వరకు మార్చేలా కృషి చేస్తూ, ఆయా సమస్యలకు తగినపరిష్కారమార్గాన్ని ప్రభుత్వం అనుసరించేలా ఐక్యవిదర్శనలను నిర్వహిస్తూ వ్రస్తుత అసమగ్రవ్యవస్థను తొలగించేలా ముందడుగువేయాలి. కేవలం యీ పోరాటాలు, వ్యతిరేక ప్రదర్శనలు, చైతన్యవంతమైన ఉద్యమాలు పట్టణప్రాంతాలకే పరిమితం కాకుండావల్లెల ప్రజలనుగూడ సమీకరించ కలిగివుండాలి అనాదే ఉద్యమం నెరవేరుతుంది.

అభ్యుదయం కాంక్షించే ప్రతి ఒక్కరికి యీ ఉద్యమంలో ప్రవేశం కల్పించాలి. నిరుద్యోగులయిన యువకులు నిరాశపడక ధైర్యంతో దేశంలోని పారిశ్రామికవేత్తలతో తమ సమస్యలగురించి వివరించి వాళ్ళు గూడా నిరుద్యోగ సమస్యలను పరిష్కరించేలా చూడాలి. ఈ నిరుద్యోగ తీవ్రతకు కారకులైనవారిని నిగ్గదీసి అడగాలి.

ఇంతకూ అన్నిటికన్నా ముఖ్యం ఐక్యత కలిగిన బలమైన ఉద్యమం అవసరం.

పరంపరాభివృద్ధిగా నిరుద్యోగం!

ఆంధ్రప్రదేశ్‌లో 1966 లో 1 లక్ష 43 వేలమందిగా ఉన్న నిరుద్యోగుల సంఖ్య 1968 జూన్‌నెల వచ్చేసరికే 1 లక్ష 62 వేలకు పెరిగింది

	రిజిష్టరు చేసుకున్న నిరుద్యోగులు	ఉద్యోగాలు దొరికినవారు	ఇంకా నిరుద్యోగులుగా ఉన్నవారు
1965	2,51,031	40,966	1.43,690
1966	2,38,401	33,786	1.44,570
1967	2.22,575	22,641	1.57,177
1968 (జూన్)	23,555	1,452	1,62 278

— ఆంధ్ర ప్రభుత్వ - బ్యూరో ఆఫ్ ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టిక్స్

నిరుద్యోగ సమస్యపై చర్చావేదిక

నేడు యువతరాన్ని ఎదుర్కొంటున్న నిరుద్యోగ సమస్యపై వారి అభిప్రాయాలను ఇటు ప్రజలకు, అటు ప్రభుత్వానికి వినిపించేయడం అత్యవసరమని భావించి యిందుపై అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ జోగీంద్రసింగ్ దయాళ్ వ్యాసంతో విశాలాంధ్ర "చర్చావేదిక"ను ప్రారంభించింది.

ఏ రాజకీయాభిప్రాయాలు కల్గిన వారైనప్పటికి, అందరినీ వేధించే ఈ సమస్యపై యువతీ యువకు లందరూ తమ అభిప్రాయాలను తెలుపండి. ఉద్యోగ ప్రయత్నంలో మీ అనుభవాలు ఏమిటి? మీరు పరుతున్న బాధలు ఏమిటి? విద్యార్థి దశలో మీరు మీ భవిష్యత్తు గురించి, మీ ఉద్యోగం గురించి కన్నకలలు ఏమిటి? నేటి వాస్తవ ప్రపంచంలో అవి ఏ విధంగా పరిణమించుతున్నాయి? ఇందుకు కారణం ఏమిటి?

దేశ భవిష్యత్తంతా యువతీ యువకుల చేతుల్లో ఉందని నాయకులు వేదికల మీద, రేడియోలోను మీ యువతరాన్ని ఆకాశానికెత్తుతూంటారు, అందుచే మీ వాణిని వారికి, యావత్తు దేశానికి వినిపించండి.

ఈ వారం శ్రీ పొందూరు రాధాకృష్ణ, శ్రీ కొట్టాపు లక్ష్మణస్వామిగార్ల అభిప్రాయాలను ప్రకటిస్తున్నాం.

[మీ అభిప్రాయాలను సూటిగా, క్లుప్తంగా మూడు నాలుగు పావుటాపుల సైజుకు మించకుండా విశాలాంధ్రకు పంపండి.]

సోషలిస్టు సమాజాన్ని నిర్మించనిదే నిరుద్యోగసమస్య పరిష్కారం కాదు

చదువుకున్న చదువులకు సార్థకం లేని అనేకమంది యువకులు నిరుద్యోగరాక్షసి విషపు కౌగిలిలోకి నెట్టబడుచున్నారు. ఉద్యోగాలు దొరక్క కొందరు సంఘ వ్యతిరేకులుగా మారుతున్నారు. కాలేజీల్లో చదువుకుంటున్నప్పుడు వారు నిర్మించుకున్న అశాసౌధాలనేలరూలి పోతున్నాయి. డిగ్రీలుపుచ్చుకున్న యువకులు రిక్షా వాలాలుగాను, సినిమా హాళ్ళు గేటు కీపర్లుగా వుంటున్నారు. వారి నిజ ఎదిస్థితిని పరిశీలించినప్పుడు ఎంతో హృదయ విదారకంగా వుంటుంది.

ఎంతో కష్టపడి చదివిన తర్వాతకూడా ఉద్యోగం దొరక్కపోతే-అతన్ని నమ్ముకున్న తల్లితండ్రుల పరిస్థితి ఎంత అగమ్య గోచరంగా వుంటుందో చెప్పలేము. ఉజ్వల భవిష్యత్తుకోసం ఉరకలు వేసే విద్యార్థికి ఆ శనిపాతంలా ఎక్కడ పనెళ్ళినా 'నో వేకెన్సీ' అన్న బోర్డులు ప్రత్యక్షమౌతాయి. దాంతో అతని హృదయం ఎంతగా కృంగికృశించి పోతోందో ఊహించడం కష్టం అనేక మంది నిరుద్యోగ బాధ భరించలేక ఆత్మహత్యలకు లోనుకావటం పత్రికల్లో తరచుగా చూస్తున్నాం

ముఖ్యంగా డిగ్రీ చదువులు చదువుకున్న యువకుల ఎదిస్థితి. ఫ్యాక్టరీలలో పని చేసుకుంటున్న కార్మిక యువకుల పరిస్థితి ఒకటిగానే వున్నది. పరిశ్రమలో పెట్టుబడిదార్లు నిత్యం లాకౌట్లు, రిట్రెంచ్‌మెంట్లు ప్రకటించి నిరుద్యోగానికి గురిచేస్తుండడం సర్వసామాన్యమైపోయింది అలాగే పొలాల్లో రెక్కలు ముక్కలుగా చేసి పంటలు పండిస్తున్న వ్యవసాయ కార్మికుల పరిస్థితి కూడా మరీ ఘోరంగా వుంటున్నది. ఉదయం పనుల్లోకి వెళితే-ఉన్న ఉద్యోగం వుంటుందో పోతుందోనన్న భయాందోళనలతో బ్రతుకుతున్నారు కార్మిక యువకులు.

ఈ తీకర పరిస్థితులకు మూలకారణం ప్రభుత్వం అనుసరిస్తున్న భూస్వామ్య - పెట్టుబడిదారీ విధానాలే.

స్వాతంత్ర్యం సిద్ధించి 22 ఏండ్లయినా - తిండికి-గుడ్డకు-గూటికి-ఉద్యోగానికి కూడా కరువు ఏర్పడినదంటే-ప్రభుత్వం సోషలిస్టు

శ్రీ కొట్టాపు లక్ష్మణస్వామి

సూత్రాలను అమలుజరపనందువల్లనే ఈ దుర్గతి సంప్రాప్తమౌతున్నది.

సోషలిస్టు దేశాల్లో ఉద్యోగ గ్యారంటీ

సోషలిస్టు దేశాల్లో చదువుకుంటున్న యువకులకు భవిష్యత్తుకోసం ఆలోచించుకోవలసిన పనిలేదు. డిగ్రీలు చేతికి రాకముందే - వారికి ఉద్యోగవకాశాలు ఆ ప్రభుత్వాలు కలిపిస్తున్నాయి. అందుచేతనే అద్భుతి యువతరం అన్ని రంగాల్లో ముందుకు పోగలుగుతున్నారు.

ప్రధానంగా మన దేశంలో చదువుకున్న యువకులకు ఉద్యోగం గ్యారంటీ అన్న భావం కలగడంలేదు. ప్రతివారికి ఉద్యోగావకాశాలు ఉన్నప్పుడే దేశ పురోభివృద్ధికి తోడ్పడగలుగుతారు. అంతేకాని - "దేశాభివృద్ధికి యువకులు కృషి చేయండని" ఉపన్యాసాలు యిచ్చినంతమాత్రాన సరిపోదు.

ముఖ్యంగా మనదేశ నాయకులు సోషలిస్టు నిర్మాణానికి కృషి చేస్తున్నామని వదే వదే చెప్పడం జరుగుతోంది. సోషలిస్టు సూత్రాలను ఎంతవరకు అమలు జరుపుచున్నారో మనకు తెలియందికాదు.

పరిశ్రమలను జాతీపరం చేసినప్పుడు,
దున్నేవానికి భూమి పంచినప్పుడు,
బ్యాంకులను జాతీయం చేసినప్పుడు,

నాయకులుచెప్పే సోషలిజం అమలుకు వస్తుంది అంతేకాని అవేమీఅమలుపర్చకుండా సోషలిజం గురించి ఉపన్యాసాలు యిచ్చినంత మాత్రాన దేశం ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కావు. నిరుద్యోగ సమస్య అంతకన్న పరిష్కారంకాదు సోషలిజం నిర్మాణానికి కృషి చేసినప్పుడే నిరుద్యోగ సమస్య పరిష్కారం కావడనికి అవకాశమున్నది

భూస్వామ్య - పెట్టుబడిదారీ విధానాలు అమలులో వున్నంతకాలం నిరుద్యోగ సమస్యకు పరిష్కారం లేదు.

సోషలిస్టు సమాజ నిర్మాణంలోనే నిరుద్యోగానికి తావులేకుండా పోతుంది. యువకులు కంటున్న కలలు పలించాలంటే సోషలిజ మొక్కటే మార్గం

కలకత్తాకు 30 మైళ్ళ దూరంలో నిన్న రాత్రి ఒక కారులో ప్రయాణం చేస్తున్న దంపతులపై ఒక దొంగల గుంపు దాడిచేసి మొత్తం సొమ్ము లూటీచేసి, పారిపోతూ కారు సాంబిలుకూడా వారు వదకు ఎత్తుకు పోయారు

నిరుద్యోగం అంటే ఎరుగని సోవియట్ యువజనులు

సోవియట్ యూనియన్ శ్రామిక శక్తిలో నూటికి 50 వంతులు యువజనులే. ఉపాధ్యాయులు, ఇంజనీయర్లు, డాక్టర్లలో సగంపుంది 30 సంవత్సరాలలోపువారే.

నిరుద్యోగం అన్నమాట కేవలం పుస్తకాలలో, విదేశ వార్తలలో మాత్రమే సోవియట్ యువతీయువకులు ఎరుగుదురు.

అమెరికాలోని 25 సంవత్సరాల లోపు ఉండే యువతీయువకులలో 10 లక్షల మందికి ఉద్యోగాలులేవు.

ఇటలీలో ప్రతీ ఏటా ఉద్యోగాల మార్కెట్‌లో ప్రవేశించేవారు 5 లక్షల మంది ఉంటే అందులో 3 లక్షల మందికి మాత్రమే ఉద్యోగాలు దొరుకుతాయి.

దుఃఖిత

శ్రీ పై. బాలయ్య

కడుపుకోత!

"ఏమమ్మా? భరతమాత!
ఎందుకిలా ఉన్నావు?
నీ తనయులు అసువులొడ్డి
నీకు స్వేచ్ఛ కలిగించిరి
ఇరువదేండ్ల స్వేచ్ఛ నిన్ను
యించుకయును మార్చలేద!
సంతోషము నీ ముఖమున
యింతేనియు కనుపించదు.
కడుచోద్యం బాయె మాకు
కారణమ్ము తెలుపవమ్మ!!"

* * *

"కడుపు చించుకొన్న యెడల
కాళ్ళమీద పడు నటంచు
ఎన్నాళ్లీ కడుపు కోత
ఎదలోనే దాచగలను!
ఈ భారత జాతి యెల్ల
నా కూరిమి సంతతి గద!
వీరిలోన బలము గలుగు
వారలు పెతనము నెరపి
బలహీనుల నణగ ద్రొక్కి
బాధల నొందించుండ
పోనిమ్మని - బాధపడక,
నే నెట్టుల సంతసింతు!!"

* * *

"సంతతిలో కొంతమంది
సకల సుఖము లొందుచుండ
కొంతమంది ఆకలితో
కుమిలి, కుమిలి ఏడ్చుచుండ
కన్న కడుపు దీని గాంచి
కాలిపోక, హర్షించునె!!

* * *

"అన్యాయము జరిగినదని
ఆక్రోశించే విద్దల
నేమని యోదార్చగలను!
ఎంత సేపు నిలుప గలను!!
వీరి మధ్య నెపటికైన
పోరు జరిగి తీరును గద!
అది చూచుట కంటె నాకు
ఆత్మహత్య నయము గదా!
ప్రతిక్షణ మాభయము తోడ
బ్రతుకు వెళ్ళదీయు చుంటి!
సంతోషమ్మెటుల నింక
సమీపించగలదు నన్ను!!"

—చిరమన శ్రీనివాసులు

"వాటికి కూడా రెండు ఆటలు పోనిమ్ లేకపోతే ఉద్యమం అణిచివేస్తారని మనల్ని పోలీసు స్టేషనుకు పట్టుకొని పోగలరు"

— by agreement with Sankar's Weekly.

మానవత్వం

శ్రీ పోదూరి రామ్మోహన్

పొద్దెండింటికి భోంచేసి నడుంవాల్చిన రాజారావు రెండింటికి లేచాడు లేవగానే అతని భార్య సరస్వతి, "మీకోసం ఎవరో గంటనుంచీ కాచు కూచున్నారండీ పాపం" అన్నది రాజారావు బద్ధకంగా వచ్చు విరుచుకుని "ఓహో" అన్నాడు నిర్లక్ష్యంగా గంటనుంచీ తనకోసం నిరీక్షిస్తున్న వ్యక్తిని అడుగ్గా వెళ్ళి చూడవలసిన అగత్యం కనిపించలేదు రాజారావుకు నిబ్బరంగా ముఖం కడుక్కుని, కాఫీత్రాగి, బట్టలు మార్చుకుని బయటకు వచ్చాడు

తను వూహించినట్టే బయట రంగారెడ్డి వున్నాడు. తనకోసం నిరీక్షించేవాళ్ళని రాజారావు వూహించగలడు. ఏ పైళ్లు కావాలని తొక్కిపెడతాడో- ఆ పైలు తాలూకా వ్యక్తులే తనకోసం ఇంటిదగ్గరకు వస్తారు. వాళ్ళదగ్గర బెట్టుచూపితే తప్ప ప్రయోజనం వుండదు

రంగారెడ్డిని చూచి రాజారావు ముఖం చిట్లించేడు "మాటి మాటికీ ఇంటిదగ్గరకు ఎందుకు వస్తారండీ. ఏదైనా పని వుంటే ఆఫీసులో కలిస్తే బాగుంటుంది. మే మున్నది పనులు చెయ్యడానికే కదండీ. రిమిషాలమీద కాగితాలు పైకిపోవాలంటే ఎట్లాకుదురుతుంది. చెబితే అర్థంచేసుకోరేం" అన్నాడు. "క్షమించాలి. మన పైలుకాస్త తొందరగా పుటప్ చేస్తేతప్ప లాభంలేదండీ. చాలా ఇబ్బందుల్లో వున్నాను. ఇందాకా మేనేజరుగారితో కూడా కలిశానండీ, అంతా నెటిల్ అయిపోయింది." అంటూ రంగారెడ్డి మూడు వచ్చినోట్లు అందించాడు.

రాజారావు నోరెత్తలేదు. నోట్లు తీసుకుని జేబులోదూర్చి "సరస్వతీ! రెడ్డిగారికికాఫీపట్రా" అన్నాడు. ఇందాకట్నించీ - సరస్వతి తలుపు చాటునవుండి అంతా గమనిస్తూనేవుంది భర్త జేబులో పడ్డనోట్లు చూచింది. అవిడకు అంతులేని ఉత్సాహం పుట్టుకొచ్చింది గబగబా వెళ్ళి,కాఫీ తెచ్చి ఇచ్చింది. రంగారెడ్డి కాఫీ తాగి వెళ్ళాడు.

రాజారావు కుర్చీలోకూచుని సిగరెట్టు కాలుస్తున్నాడు. కాసేపటికి సరస్వతి ఇంట్లోకి వెళ్ళి, సుశీలను వెంటబెట్టుకుని రాజారావు గదిలోకి ప్రవేశించింది. సరస్వతీ, సుశీల రాజారావు కెదురుగా నిల్చున్నారు. వారి రాకలోని వుద్దేశం అతనికి అర్థమయింది అయినా ఏం మాట్లాడలేదు అతను.

'అయితే మీరివుడు బజారుకువెళ్తున్నారా!' కాసేపుండి సరస్వతి ప్రశ్నించింది అప్రశ్నలోని సూచనను రాజారావు గమనించకపోలేదు.

"ఏమిటి విషయం" అన్నాడు కనుబొమ ఎగరేస్తూ.

సరస్వతి సుశీలను చూపిస్తూ "అదేనండీ మీ చెల్లెలకేమైనా బట్టలు తెస్తారేమో అని. పాపం ఓణీలన్నీ పోయాయండీ" అన్నది.

"నరే. మరయితే నీకేంబజారంలేదా?" లేస్తూ అన్నాడు రాజారావు.

"అబ్బే నాదేముంది లెండి? ముందు సుశీలకూ. పిల్లలిద్దరికీ లెండి నా బట్టల కేమొచ్చె."

"లేదు. అందరికీ ఒకేతూరి తెస్తాలే. మళ్ళీ మళ్ళీ నే తిరిగిరావలేను."

"సరే, మీ యిష్టం - పిలుంటే లెండి అలాగే" అన్నది ఆమె.

రాజారావు గది నుంచి బయటకు వచ్చి, "అయితే, బట్టలేనా, ఇంకేమైనా తేవాలా?" అన్నాడు సరస్వతి నుద్దేశించి

"ఇప్పటికైతే బట్టలు చాలెండి. అం మరచాను. వచ్చేప్పుడు రిజెలో రండి దాబూ, త్వరగావస్తే, అందరం భోంచేసి సినిమాకు వెళ్ళాలను కుంటున్నాము మేము" ప్రతిపాదించింది స్వరస్వతి.

"వద్దులేవోయ్ ఇన్వాళ సినిమాకు, రేపో ఎప్పుడో తప్పకుండా వెళ్దాం."

సరస్వతి ఒప్పుకుంది. రాజారావు యిల్లు విడిచాడు

తర్వాత ఓ గంటా గంటన్నరకు మూడు ప్యాకెట్లతో రాజారావు ఇంట్లో ప్రత్యక్షమయ్యాడు. సరస్వతి, సుశీల, పిల్లలు బట్టలు చూసి తెగ మురిసిపోయారు. అన్నీ ఖరీదైనవే, పైగా ఉల్పాగా వచ్చిన డబ్బుతో కొన్నవాయె. మురిసిపోక, బట్టలమీద ఇంత ఖర్చాయనే అని బాధ పడేందుకు వీలే లేదు.

ఎవరిబట్టలు వాళ్ళు సర్దుకున్న తర్వాత, సరస్వతి రాజారావు దగ్గరకొచ్చి "మరి స్నానం చేస్తారా ఇప్పుడే! కాసేపు రెస్టు తీసుకుంటారా?" అన్నది.

"స్నానం రాత్రికి చేస్తానోయ్. చూడు సరస్వతి ఇంట్లోచక్కెరా.నగ్గబియ్యం వున్నాయా?" అన్నాడు రాజారావు.

"వున్నాయండీ ఏం చేయమంటారు."

"రాజారావు కాసేపు వూరుకుంటే, "కీకు చెయ్యి సరస్వతీ, రాత్రికి మనింటికో అతిథి వస్తాడు. "అంటూ లేచి గుమ్మం దగ్గరకు వచ్చాడు.

సరస్వతి వెనకాలేవచ్చి "ఒకరేనా?" అన్నది.

"ఆఁ"

"ఎవరేమిటి?" సాగదీసింది.

"వాడే నా ప్రెండు చలపతి"

సమాధానం విని సరస్వతి ఉలిక్కిపడింది

రాజారావు వీధిలో వెడుతున్నాడు. సరస్వతి గుమ్మంలో నిల్చుంది వద్దనుకున్నా తన మనసు చలపతిమీదికే తిరుగుతున్నది. వాడు పిల్చుకొచ్చేది ఆ చలపతినేనా? అయ్యుండదు ఎహూతా టీవర్ చలపతినే అయ్యుంటుంది. ఏమైతేనా 'ఆ చలపతి'నే పిల్చుకొచ్చినా ఆశ్చర్యంలేదు 'ఆచలపతితో' కూడా వీరికి మంచి స్నేహితముండేట్లు వాడు తనలో ఒకతూరి అన్నట్లు జ్ఞాపకం

సరస్వతి ఆలోచనలోంచి తేరుకుని ఇంటోకి వెళ్ళి వంట ప్రయత్నంలో మునిగిపోయింది.

సరిగ్గార్నాలుగ్గంటలకల్లా రాజారావు చలపతిని వెంటబెట్టుకుని వచ్చాడు వరండాలోకుర్చీలు వేసుకుని ఇద్దరూ నిర్వాపాజీ మాట్లాడుకుంటున్నారు.సంభాషణనికేవలం ఒకవిషయానికిపరిమితం చేయకుండా వేపకాయ దగ్గర్నుంచీ వేదాంతందాకా గట్టిగా మాట్లాడుకుంటున్నారు.

ఇంతలో సరస్వతి వరండాలోకి వచ్చింది. వాళ్ళను అన్నానికి లేవమనేందుకు వచ్చింది. ఆమె ఆమెరాకతో సంభాషణ ఆగి పోయింది, సరస్వతి చలపతి వైపు చూపినక్షణమే ఆమె ముఖం వివర్ణమైంది, ఆమె గిరుక్కున ఇంట్లోకి వెళ్ళి పోయింది

"వంట యిందా సరస్వతీ" అంటూ రాజారావు లేచి ఆమెను వంటగదిదాకా అనుసరించాడు, అతను ఆమె దగ్గరగా నిల్చుని "వంటయిందా, "అన్నాడు. "ఆఁ" సమాధానంలో ఆగ్రహం చిరాకు కనిపిస్తున్నై.

"మరి కూర్చోమా?"

ఆమె పలకలేదు, ఉలకలేదు ఓరిగే పట్టూర్పులువిరుస్తోంది. ముఖంలో ఆగ్రహం చిరాకు తగ్గలేదింకా.

"లేటుగా వచ్చామని కోపమా?" అనున యిందబోయాడు అతను.

ఆమె ఆగ్రహం పెట్టలేకింది.

"లేకేంఖర్మం. అసలు రాకుండా వుండవలసింది."

తీక్షణంగా అన్నది.

రాజారావు కాస్త వికిలుడై పోయాడు.

"ఏమిటి సరస్వతీ నీవంటున్నది"

సరస్వతి ఏం సమాధాన మివ్వలేదు. అతను ఆమె దగరకు వచ్చి భుజాలపై చేతులు వేసి "మరెందుకంత కోపం" అన్నాడు.

"ఏమిటో ఆ నిర్వాకం?" కటువుగా అడిగాడు. "ఛీ! నా నోటితోనే చెప్పాలా?" ఆమె అసహ్యంగా ముఖం పక్కకు తిప్పుకున్నది.

రాజారావుకు ఆమె ధోరణి బొత్తిగా బోధపడలేదు. కొన్ని క్షణాల తర్వాత,

"నీకేమైనా పిచ్చెక్కిందా సరస్వతీ" అన్నాడు. మీరుచేసిన నిర్వాహకాన్ని చూసి వెళ్ళమని సమాధానం వచ్చింది.

అమెతన కోపాన్నీ, అసహ్యాన్నీ మాటల రూపంలో వ్యక్తంచేసింది. "అడ్డమైన వాళ్ళనీ అన్నానికి ఆహ్వానించేంత పిచ్చి నాకింకా పట్టలేదు"

రాజారావుకు సరస్వతి ధోరణి కొద్దిగా బోధపడింది. కాసేపుండి అతను, "ఏమిటి చలపతివిషయమేనా నీవంటున్నది"అన్నాడు "అ (ప్రబుద్ధునిగురించే"

"చలపతిని గురించి నీకు పూర్తిగా తెలియదు సరస్వతీ తెలుస్తే ....." అతని మాటను పూర్తికానివ్వలేదు ఆమె.

"నాకేకాదు ఈ వీధికంతా తెలుసు ఆ పిచ్చిజ్జి గురించి"

"ఏమిటి తెలుసు నీ తలకాయ" అనిహృదయం బద్దలవుతున్నది. ఆమె మాటలు విని.

సరస్వతి చెక్కిళ్ళపై కన్నీరు దుముకుతున్నది, ఏడుస్తూనే, "అసలు నన్ను మీరో సంసారస్త్రీగా తలస్తే, ఆ చలపతికి నాచేత అన్నం పెట్టించడానికి ఒప్పుకునే వారు కాదు. నన్ను మీరు బాధపెట్టాలనే .." ఎడుపు ఆపివేసింది. ఆమె మాటల్ని కన్నీళ్ళు తుడుచుకుంటూ చలపతి వేపు చూస్తున్నది ఆమె. అతను మెల్లిగా ఇలా అన్నాడు. 'చలపతీ-చలపతి పరిస్థితి తెలిసినవాళ్ళెవరూ చలపతినికంగుడించుకోరు. సరస్వతీ అతనలా మారిపోయాడంటే .." అమెమెంటనే లంఘించుకుంది. "ఛీఛీ మళ్ళీ సమర్థిస్తున్నారో అనిపిస్తున్నా? పరిస్థితులట పరిస్థితులు. ఎంతదారుణమైన పరిస్థితుల్లో చిక్కుకుంటేమాత్రం - మానవత్వం వున్న మనిషి భార్యను-అగ్నిసాక్షిగా పెళ్ళాడిన కార్యను ఆ ఒకరికి, ఛీ! ఎంతసిగ్గు మాలినపనండీ."

చలపతి మానవత్వాన్ని అభినందించే సరస్వతి మానవత్వాన్ని తెలుసుకుని, రాజారావు విస్తుపోయాడు. తోటి మానవుడు ఆక

రేడియో

సోమవారం నవంబరు 18
శక 1890 కార్తీక 27

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉదయం. 6.00 వందేమాతరం ప్రసార. విశేషాలు. 6.10 భక్తిరంజని ద్వాదశ లింగ స్తోత్రం - తూము నరసింహదాస్ కీర్తనలు: 6.40 అం వా: 6.45 సూక్తి ముక్తావళి. 6.50 పాలం ఎనులు. 7.00 తె. వా: 7.15 హైదరాబాద్ వలె 7.30 సంస్కృత పాఠము: 7.45 సంగీత శిక్షణ (సీనియర్లకు). 8.00 అం. వా. 8.15 హిం. వా: 9.30 ప్రసార సమాప్తి

మధ్యాహ్నం 11.45 ఉన్నత పాఠశాలలకు. 12.05 ప్రసార సమాప్తి.

12.30 కార్మికుల కార్యక్రమం. 1.00 చిత్రతరంగిణి. 1.30 అం. వా: 1.40 హిం. వా: 1.50 తె. వా: 2.00 వాతావరణ సూచన. 2.01 వాద్య సంగీతం. 2.10 హైస్కూళ్ళకు: 2.30 ప్రసార సమాప్తి.

సాయంత్రం 5.55 స్థానిక ప్రకటనలు: 6.00 అం. వా. 6.05 ప్రాంతీయ వార్తలు, 6.15 గాంధీబాబు - జాతీయ గీతాలు. 6.30 ఉభయ భాషలలో పిల్లలకు. 6.45 గాంధీజీ ఆత్మకథ: 7.00 తె. వా. 7.15 ఎంటర్‌టైనింగ్, 7.45 వికాసతరంగిణి (హైస్కూలు). 8.00 విశ్వవిద్యాలయాలకు 8.30 ఆంగ్లం. 8.40 లలిత సంగీతం. 8.50 ఈ రోజు పార్లమెంట్; 9.00 అం వా; 9.15 ఢిల్లీనుండి రిలే. 9.30 డాన్స్ క్విక్‌స్టెప్ : నాటిక - రదన - బందా. 10.30 అం.వా. 10.35 ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (ఎ)

405.4 మీ. (740 కిలో సై.)
62.50 మీ (4800 కిలో సై)

ఉదయం 6.30 వందేమాతరం: 6.40 అం. వా: 6.45 భక్తిరంజని, 7.00 తె. వా: 7.15 వి. కుప్పుస్వామి వయోలిన్. 7.30 సంస్కృత పాఠము 7.45 గానసుధ: 7.55 సూక్తి ముక్తావళి. 8.00 అం. వా. 8.15 హిం. వా. 8.30 వి లక్ష్మి. 9.00 వాతావరణ సూచన - ప్రసార సమాప్తి

మధ్యాహ్నం 11.45 ఉన్నత పాఠశాలలకు - సాంఘికశాస్త్ర పాఠము 8 వ తరగతి: 12.05 ప్రసార సమాప్తి

12.30 కార్మికుల కార్యక్రమం: 1.00 వి. కుప్పుస్వామి - వయోలిన్. 1.30 అం. వా. 1.40 చిత్రతీపు: 1.50 తె. వా. 2.00-వాతావరణ సూచన. లలితసంగీతం: 2.10 హైస్కూళ్ళకు. 2.20 ప్రసార సమాప్తి.

సాయంత్రం 5.55 స్థానిక ప్రకటనలు. 6.00 అం. వా 6.05 ప్రాం. వా. 6.15 ఉర్దూలో కార్యక్రమం (హైదరాబాద్ కవులు మాత్రమే), 6.25 ముఖ్య ప్రకటనలు. 6.30 వ్యవసాయిక విషయాలు. 7.00 తె. వా 7.15 ఆత్మకథ. 7.30 చిత్రతీపు. 7.45 జాతరంగణి 8.00 అంగ్లమును. 8.30 వి. లక్ష్మి: 9.00 అం. వా. 9.15 ఢిల్లీనుండి రిలే: 9.30 డాన్స్‌క్విక్‌స్టెప్ బందా కనకలింగేశ్వరరావు: 10.30 అం. వా. 10.35 హిం. వా: 10.40 వాతావరణ సూచన, జనగణమన - సమాప్తి.

కడప

333.3 మీ. (900 కిలో సై.)
సా॥ 5.55 నుండి రాత్రి 10.40 వరకు
శనివారములు మాత్రము
సా॥ 5.55 నుండి రాత్రి 11.10 వరకు

విశాఖపట్నం

322.6 మీ (930 కిలో సై.)
సా॥ 5.55 నుండి రాత్రి 10.40 వరకు

'మానవత్వం'

(5 వ పేజీ తరువాయి)

రక్తాన్ని బ్లడ్‌బ్యాంకులో అమ్ముకుని కొన్నాళ్ళు బ్రతికారు. వళ్ళుచెడింది మంచాన పడ్డాడు. ఆ స్థితిలో కేవలం ఎండ్రెండు రూపాయల కోసం వేసక్టమీ ఆపరేషన్ చేయించుకున్నాడు. పిల్లల్నిద్దరినీ, ఒకణ్ణి - ఓ వకీలు దగ్గిరా, మరొకణ్ణి ఓసడ్యిన్ స్పెక్టరు దగ్గిరా వదలాడు ఏనిచేసేందుకు ఎన్నితిప్పలుపడ్డా ఆకలి బాధ ఉపశమించలేదు దావానలంలా చుట్టు ముట్టుతున్న ఆకలిని సహించలేక చలపతి భార్యను ఆయనికి ప్రేరేపించాడు. కానీ సరస్వతీ నువ్వో విషయం జ్ఞాపకం తెచ్చుకో నేను అప్పుడప్పుడు లంచం తీసుకునే విషయం నీకు బాగా తెలుసు మరి ఇది అనీతి కాదా? ఒక తూరి కాకపోతే ఒకతూరైనా నువ్వు నన్ను మందలించావా? లేదే? పైపెచ్చు ప్రోత్సహించావు లంచం డబ్బులో చీరెలూ వగైరాలు తెప్పించి కులికిన నువ్వు చలపతిని చూసి అసహ్యించుకుంటున్నావా? కనీసం అతను నా సేవకు ఏనాడు క్షమించలేక పోయాడే! పైగా అతని మానవత్వాన్ని విమర్శిస్తున్నావా? కేవలం సౌఖ్యాల కోసం, సౌకర్యాల కోసం అనీతిమార్గంలో నడిచేందుకు- నన్ను ప్రోత్సహించిన నీకు చలపతి కంటే ఏవిధంగా గొప్ప మానవత్వం వున్నట్లు? అసలు నీకూ-అతనికీ వున్న వ్యత్యాసమేమిటి? నీకంటే అతనే మెరుగు సరస్వతీ. అతని మానవత్వం ఎంకిచం కాబట్టి. నువ్వు చేజేతులా నీమానవత్వాన్ని ఎంకిచేయడం చేసుకుంటున్నావు"

హృదయంలో మూటలకోసం ఆరాటపడుతున్న భావాలని, బలవంతంగా అణచుకొని, రాకారావు మెల్లగా బయటకు నడిచారు.

హైదరాబాద్ (బి)

238 మీ. (1060 కిలో సై.)

మధ్యాహ్నం: 2.00 కార్యక్రమ వివరణ. శాస్త్రీయ సంగీతం. 2.10 ఉ వా. 2.20 సుగం సంగీత్. 2.30 స్త్రీలకు - (ఉర్దూ). 3.00 ప్రసార సమాప్తి.

రాత్రి 8.00 కన్నడములో కార్యక్రమం. 8.30 ఆంగ్లమును. 8.40 అంబాదాస్ ఆప్టే బయోలిన్: 9.00 చిత్రపటోనే. 9.15 ఉర్దూలో కార్యక్రమము: 10.00 అంబాదాస్ ఆప్టే ఖయాల్ 10.30 జనగణమన - ప్రసార సమాప్తి.

మద్రాసు - (బి)

211.3 మీ. (1420 కిలో సై.)

ఉదయం. 6.55 వందేమాతరం. మంగళధ్వని. 7.00 తె. వా: 7.15 ఇతిహాసాలు 7.30 మద్రాస్ ఎ వలె. 8.00 అం. వా. 8.15 ప్రసార సమాప్తి

(211.3 మీ 1420 కి. సై)

మధ్యాహ్నం 1.00 పాశ్చాత్య సంగీతం 1.30 అం. వా. 1.40 హిం. వా. 1.50 తె వా: 2.00 ప్రసార సమాప్తి.

211.3 మీ. (1420 కిలో సై.)
[నా॥ 5.30 నుండి 6.05 వరకు
60.98 మీటర్ల పై గూడా]

సాయంత్రం 5.30 పాశ్చాత్యసంగీతం. 6.00 అం. వా: 6.05 మద్రాస్ ఎ వలె. 6.30 చెండి రూపాయి కథానిక: 7.00 తె వా: 7.15 గీతమాలిక. 7.30 చిత్రగానం. 8.00 జి. ఎట్టమ్మాళ్ గాత్రం, 8.30 ఆంగ్లం (డి రిలే). 8.40 విరాపు సంగీతం. 8.50 అం వా. 9.00 అం. వా: 9.15 ఢిల్లీ నుండి రిలే: 9.30 వాయిద్య సంగీతం. 10.00 హిందూస్తానీ సంగీతం. ఎస్. రాజమయోలిన్ 10.30 అం. వా: 10.35 వాతావరణసూచన జనగణమన ప్రసార సమాప్తి

వీరవియత్నామ్‌కు జేజేలు!

(3 వ పేజీ తరువాయి)

యుద్ధ తంత్రజ్ఞుల ఎత్తుకాలూ, ఎత్తుగడలూ వియత్నామ్ ప్రజలముందు నుట్టివారైనాయి.

ఎస్తుక వియత్నామ్ భూమిని సువర్ణభూమిగా మన ప్రాచీన భారతదేశం విలుస్తూండేది ఈ సువర్ణభూమి వర్తమాన చరిత్రకంతకూ మహోజ్వల ఘట్టంగా నిలిచి అమెరికాను మట్టి కరిపించింది. సంవత్సరానికి 3 వేల కోట్ల డాలర్లను అంటే భారతదేశ మొత్తం జాతీయోత్పత్తిని మించిన ధనాన్ని అమెరికా ఈ యుద్ధానికి ఖర్చుపెట్టింది. ప్రపంచాని కంతకు ఎక్కువ మారణ శక్తి కల్గిన సైన్యంగా అమెరికా గొప్పలు చెప్పుకుంటూ ఉండేది. కాని ఈ గొప్పలన్నీ వియత్నామ్ వీర ప్రజానీకం వమ్ము చేసింది.

ఒక జాతి ప్రజలు చైతన్యవంతులైనప్పుడు-శత్రువు ఎంత గొప్ప ఆయుధాలను కల్గిఉన్నప్పటికీ-అది ఒక కాగితం పులి మాత్రమే అవుతుంది. కొంతకాలం క్రితం ఉత్తర కొరియాలో పట్టుబడిన గూఢచారి నౌక ప్యూబిలో ఉదంతంలో అమెరికాను ఉత్తర కొరియా అమెరికాను దాసోహం అనిపించిందంటే ఈ నాడు అమెరికా నిజంగానే కాగితం పులిగా చూడబడుతూందని చెప్పవచ్చు.

పారిస్ చర్చల్లో పాల్గొంటున్న ఉత్తర వియత్నామ్ ప్రతినిధి "అమెరికా చేసిన ఘోర నేరాలను, పాపాలను క్షమన చేసుకోడానికి పనికిరాదు" నరికిపడినంత నీరు లేదు' అని అన్నారట.

అనేకమంది విలేకరులు ఉత్తర వియత్నామ్ ప్రజలమహత్తర పోరాటాన్ని వారి అసమాన త్యాగాలను స్వయంగాచూశారు! మార్క్సిజం వారి చైతన్యానికి ఏ విధంగా మెరుగులు దిద్దిందీ భవిష్యత్తుపట్ల వారికి ఏ విధంగా అవంచల విశ్వాసాన్ని కల్గించిందీ తాను స్వయంగా చూశానని ఫ్రెంచి ప్రెస్ ఏజన్సీ విలేకరి ప్రఖ్యాత జర్నలిస్టు జీన్ రాఫెలి తెలియజేశారు.

ప్రజల మనస్సులలో ఒకభావం ప్రవేశించిన తరువాత అది ఒక భౌతిక శక్తిగా ఏ విధంగా మారుతుంది? అన్న విషయాన్ని తాను స్వయంగా వియత్నామ్‌లో చూశానని ఈ విలేకరి అన్నారు. తాను మార్క్సిజానికి వ్యతిరేకమే అయినప్పటికీ వియత్నామ్ ప్రజల విషయంలో మార్క్సిజం ఒక మహోన్నత కరమైన శక్తిగాపనిచేసిన విషయం కాదన లేనని అన్నారు.

ఒక్క వియత్నామ్ జాతీయుని తంపడానికి 10లక్షల డాలర్ల చొప్పున అమెరికా ఇచ్చుపెట్టినవనిఅమెరికాలోనికంప్యూటర్లు లెక్కగట్టినట్లు తెలుస్తోంది.

1966 లో శ్రీమతి ఇందిరా గాంధీ జాన్సన్‌తోసంభాషణలుజరిపిన అనంతరం ప్రకటన చేస్తూ "జాన్సన్ శాంతివాది" అన్నారు ఆనాడు శ్రీమతిగాంధీ అమెరికా వియత్నామ్ నుండి పైదొలగాలనీ చెప్పవలసిందిపోయి శాంతివాది అనే సర్టిఫికెట్ జాన్సన్‌కు యివ్వడమే విడ్డూరం ఇప్పుడు జాన్సన్, బాంబింగ్ విరమణ చేస్తూచేసిన ప్రకటనను "ధైర్యం. విజ్ఞతలతో కూడుకున్న నిర్ణయం" అని ప్రశంసించారు. కాని వియత్నామ్ విరోచిత పోరాటం గురించికాని, వారి త్యాగాల గురించికాని ఒక్కమాటకూడా చెప్పలేదు ఉత్తర వియత్నామ్‌తో భారత ప్రభుత్వం వర్తకం చేయడానికికూడా చాలాకాలం నిరాకరించింది. కాని అదే సమయంలో ట్రక్కులను, వేగన్లనుదక్షిణవియత్నాంకు ఎగుమతి చేయడానికి ఎట్టి అభ్యంతరము లేకపోయింది. అంతర్జాతీయ కంట్రోలు కమిషన్ అధ్యక్షులుగా భారతప్రభుత్వం తన బాధ్యతలను నిర్వర్తించడంలోకూడా విఫలమైంది. ఇటీవల కలకత్తాలో ఉత్తరవియత్నామ్ దౌత్యప్రతినిధి మాట్లాడితే ఎంతమాత్రం దానిని పరిగణించక పోవడం. అదే అమెరికా దౌత్యప్రతినిధులు మాట్లాడితే దానికి ఎక్కడలేని విలువ యివ్వడం జరిగింది

యుద్ధనేర స్తులను అభినందించడం కంటే చేయవలసిన పంచివసులు చాలానే ఉన్నాయి. వాస్తవం చెప్పాలంటే ఉత్తర వియత్నామ్‌పై బాంబింగ్ నిలుపుదల యించుమించు గత్యంతరంలేని స్థితిలోనే జాన్సన్ ప్రకటన చేసింది అయితే యిది యుద్ధం పూర్తి విరమణకు అమెరికా సైన్యాల ఉపసంహరణకు దారితీయాలి. అమెరికా ఈ చర్యలు తీసుకుంటుందా? లేదా అన్నవిషయం పైనే పారిస్‌లో జరిగే సంభాషణలు ఆధారపడి ఉన్నాయి.

ఈ వియత్నాం పోరాట చరిత్ర అంతటలోను భారతదేశం వహించిన పాత్ర ఏమిటని చూస్తే ఏమీ చెప్పుకోడానికి లేదనే చెప్పాలి.

కొన్నాళ్లక్రితం అధ్యక్షుడు హోచిమిన్ భారతదేశం వచ్చినపుడు విలేకరులు ప్రశ్న అడుగుతూ "భారత దేశంలో గాంధీజీతో పోల్చితే వియత్నాంలో మీ పాత్ర ఏమిటో వివరించండి" అని కోరారు. ఇది పొరపాటు ప్రశ్నఅని హోచిమిన్ సమాధానం చెబుతూ అటువంటి పోలిక పోల్చడం మూర్ఖమనీ అంటూ "నేనూ, ఇంగా ఇతరులు విప్లవకారులం. కాని నేను మహాత్మాగాంధీ అనుచరుణ్ణి-అది ప్రత్యక్షంగా కావచ్చు-పరోక్షంగా కావచ్చు" అని అన్నారు (టైమ్స్ ఆఫ్ ఇండియా 7 ఏప్రిల్ 1968) నేను గాంధీ జీవితచరిత్ర చదువుకుంటున్నాను ఈ సందర్భంలో ఒకటి స్పష్టంగా చెప్పుకోవడం హో చి మిన్ ఉత్తర వియత్నామ్ పితృప్రతినిధి నిజమైన, మహోన్నతమైన ప్రతినిధి - విశ్వానికి (అజయానికి) మారు రూపంగా నేడు ప్రపంచంలో ఎవరినైనా చెప్పుకోవలసివస్తే హో చి మిన్‌ను చెప్పుకోవాలి. గాంధీజీ లహింసా సిద్ధాంతం ప్రపంచగా పేరొందితే హోచిమిన్ "అభయ" సిద్ధాంత ప్రవక్తగా నేడు ప్రపంచంలో పేరొందాడు

"అభయ" పతాకం నేడు వియత్నామ్ పసుపీపులలో ఎగురుతోంది! ఈ దేశం ఇంకా మరింత దైర్యోత్సాహాలను నింపుకొని అరుణారుణ కాంతి పథంలో క్రాంతియాత్ర సాగించుగాక!

న్యూఢిల్లీ, నవంబరు 14 హరేన్ ముఖర్జీ వ్యాసం అనుసరించి

క్రీడారంగం

యూనివర్సిటీ బాస్కెట్‌బాల్ పోటీలు

ఆంధ్రా, వేంకటేశ్వర యూనివర్సిటీల ఓటమి

మైసూరు నవంబరు 15

నేడిక్కడ ప్రారంభమయిన దక్షిణ మండల అంతర్ యూనివర్సిటీ బాస్కెట్‌బాల్‌పోటీలో ఆంధ్రా, వెంకటేశ్వర యూనివర్సిటీల జట్లు మద్రాసు, బెంగుళూరు జట్ల చేతిలో ఓటమి పొందాయి.

బెంగుళూరు జట్టు 151 పాయింట్లు చేయగా శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ జట్టు 30 పాయింట్లు మాత్రమే చేయగలిగింది. బెంగుళూరు జట్టు కెప్టెన్ దేవదాసు. హన్‌పాల్‌లో చేరొక 44.20. పాయింట్లు చేసి అగ్రస్థానాన్ని సంపాదించారు.

మద్రాసు జట్టు 98.57 పాయింట్ల అధిక్యతతో ఆంధ్రయూనివర్సిటీ జట్టును ఓడించింది

మద్రాసుజట్టులోని ఆనంద్‌రాజ్ 21 పాయింట్లు ఆంధ్ర జట్టు కెప్టెన్ చంద్రశేఖర్ 21 పాయింట్లు చేశారు.

ఆంధ్ర జట్టుకు విజయం

హైదరాబాద్. నవంబర్ 15

నేడిక్కడ జరిగిన 7 వ జూనియర్ జాతీయ ఫుట్‌బాల్‌పోటీలో ఆంధ్రప్రదేశ్ జట్టు కేరళపై విజయాన్ని సాధించింది.

ఆట చివరి 3 నిమిషాలలో ఆంధ్ర జట్టులోని అవుట్‌సైడ్-రైటు రామమోహన్ వెంట వెంటనే రెండు గోలులు చేసి ఆంధ్ర జట్టును పూర్తి పాయింట్లు సంపాదించి పెట్టారు.

మొదటి 20 నిమిషాలలో రెండుజట్లమధ్య పోటీ సమంగా జరిగింది. ఆట మొదటి భాగంలో గోలు చేసేందుకు ఆంధ్ర జట్టుకు అవకాశం వచ్చినప్పటికి ఫలితం లేకపోయింది. మొదటిభాగం పూర్తయ్యేముందు ఆవుట్-సైడ్ రైట్ లతీఫ్‌ద్దీన్ గోలు చేసేవాడే. కాని బంతి సరిగా అందనందువలన, గోలుకు కొంచెం దూరంగా బంతినికొట్టాడు.

ఆట రెండవభాగంలోకూడ ఆంధ్రజట్టు అధిక్యతలోనే వున్నది. ఆట సమయాన్ని వృధాచేసేందుకు కేరళ జట్టు బంతిని బయటకు కొట్టడం ప్రారంభించింది. ఆట చివరి 3 నిమిషాలలోరామమోహన్, లతీఫుద్దీన్ నుండి బంతినితీసుకొని మొదటిగోలును చేశాడు గోలుచేయడంతో ఉత్సాహాన్ని పొందిన ఆంధ్రజట్టుఆట చివరినిమిషంలో మరొక గోలును చేసింది. రేపు కేరళ, మద్రాసు జట్లమధ్య పోటీజరుగుతుంది.

ఉత్తర రైల్వే ఓటమి

హైదరాబాద్. నవంబరు 15

నేడిక్కడ జరిగిన 15 వ అంతర్ రైల్వే వాలీబాల్‌పోటీలో ఇంటిగ్రల్‌కోచ్ ఫ్యాక్టరీ 3.1 గేముల అధిక్యతతో ఉత్తర రైల్వే జట్టును ఓడించింది ఈ పోటీలు ప్రారంభమైనప్పటినుండి ఎప్పుడుఓడిపోని ఇంటిగ్రల్‌కోచ్ ఫ్యాక్టరీజట్టు ఉత్తరరైల్వేతో జరిగినపోటీలో ఒకగేములో ఓడిపోయింది.

(బి) గ్రూపులోనేవున్న పశ్చిమరైల్వే జట్టు ఇంటిగ్రల్‌కోచ్ ఫ్యాక్టరీజట్టుతో సమానంగా 8 పాయింట్లు సంపాదించింది.

గ్రూప్ 'ఏ' లో దక్షిణమధ్య రైల్వే కలకత్తాపోర్టు కమీషనర్సు జట్టుకి పాయింట్లు సంపాదించి మొదటి స్థానంలో వున్నాయి ఈ రోజు జరిగిన పోటీలో కలకత్తా పోర్టు కమీషనర్సుజట్టు రైల్వేబోర్డును ఓడించింది మరొక పోటీలో దక్షిణ మధ్యరైల్వేజట్టు దక్షిణరైల్వేను ఓడించింది.

గ్రూపు 'బి'లో రేపుజరిగే ఫైనల్ రౌండు పోటీ పశ్చిమ రైల్వే, ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీలమధ్య జరుగుతుంది

పంజాబ్‌కు యూనివర్సిటీ వాలీబాల్ చాంపియన్ షిప్

రాయపూర్. నవంబర్ 15

నేడిక్కడ జరిగిన అఖిలభారత అంతర్ మండల యూనివర్సిటీ వాలీబాల్ ఫైనల్ పోటీలో పంజాబ్‌జట్టు గెలుపొందింది.

పశ్చిమ మండల చాంపియన్సు అయిన విక్రమ యూనివర్సిటీ జట్టు ద్వితీయస్థానాన్ని తూర్పుమండల చాంపియన్సు అయిన గోరఖ్‌పూర్ తృతీయ స్థానాన్ని గెలుపొందాయి

ఈపోటీల పోటీల వివరాలు. పంజాబ్ 15-1 15-5 స్కోరుతో మధురైను ఓడించింది

విక్రమ్ యూనివర్సిటీ 10 15 15 4.

పురుషుల జట్టులో పాస్ట్ బౌలరుగా ఆస్ట్రేలియా యువతి

న్యూఢిల్లీ, నవంబరు 16

సౌత్‌వేల్సులో జరిగిన మొదటితరగతి పురుషుల క్రికెట్‌పోటీలో 19 సంవత్సరాల కుమారి జెనమార్ పెర్సన్ పాస్టుమీడియం బౌలరుగాపాల్గొన్నది ఆస్ట్రేలియాలో పురుషులతోపాటు మొదటి తరగతి క్రికెట్ పోటీలో పాల్గొన్న మొదటి స్త్రీ కుమారి జెనా.

యార్కషైర్ పోటీలలో పాల్గొనే గుస్సింగ్ జట్టుతోకలసి జెనా ఆడుతూందని ఆస్ట్రేలియా సమాచార శాఖ తెలియచేసింది.

మొదటిసారిగా జెనా పాల్గొన్న పోటీలో 9 వోవర్లు బౌలింగేసి 37 పరుగులకు రెండు వికెట్లను పడగొట్టింది, ఆమె బౌలింగేసిన 9 వోవర్లలో 1 వోవరు మెడన్ వోవర్. ఆ పోటీలో 6 పరుగులు చేసింది.

మొదట్లో బౌలింగేసేందుకు కొంచెం భయపడటం వలన ఎక్కువ పరుగులను ఇవ్వవలసి వచ్చిందని జెనా తరువాత తెలియచేసింది. చివర బౌలింగేసిన 5 వోవర్లలో 10 పరుగులను మాత్రమే ఇచ్చింది. ఆస్ట్రేలియాలో పర్యటించే ఇంగ్లాండు క్రికెట్ జట్టులో ఆడేందుకు ఎన్నిక చేయబడిన 20 మంది స్త్రీల క్రికెట్ జట్టులో జెనా కూడ వుంటుంది.

ఈజిప్టుకు సోవియట్ భారీ సైనిక సాయం

బ్రస్సెల్స్, నవంబరు 14

ఈజిప్టుకు సోవియట్ సైనిక సాయం ఇటీవల చాలా పెరిగింది

రష్యావద్దనే ఇప్పటికే 3 వేల మంది సోవియట్ సలహాదార్లున్నారు. ఇటీవల ఇజ్రాయిల్ దాడి జరిపిన అల్వాన్ దాం ప్రాంతంలో కూడా వీరున్నారు.

ఒక వైపున ఈ సహాయం చేస్తూనే మరొకవైపున నిగ్రహం పాటించ వలసిందిగా ఈజిప్టును సోవియట్ సలహా ఇస్తున్నది

ఇజ్రాయిల్‌లో అపరిపక్వంగా యుద్ధానికి తలపడవలదని అలా జరిగితే అది అమెరికా సోవియట్ యూనియన్‌లు నేరుగా తలపడేందుకు దారితీస్తుందని ఐక్య అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాజర్‌కు సోవియట్ విజ్ఞప్తి చేసింది.

ఇజ్రాయిల్ అరబ్ దేశాలమధ్య ఉద్రిక్తత ప్రబలి, ఇటీవల సూయజ్ కాల్వపై కాల్పులు జరిగిన తదుపరి, సోవియట్ ఈ విజ్ఞప్తి చేసినట్లు దౌత్యవర్గాల వార్తలు తెలుపుతున్నవి.

అరబ్ రాజ్యాలకు దౌత్యపరంగా కొంత సహాయం చేయడానికి, ఇజ్రాయిల్‌పై ఒత్తిడి చేయడానికి సోవియట్ హామీ యిచ్చినట్లు తెలుస్తున్నది.

కుల, ప్రాంతీయ తత్వాల పెరుగుదల

కేంద్రమంత్రి ఆందోళన

న్యూఢిల్లీ, నవంబరు 14

స్వాతంత్ర్యానికి ముందు దేశంలో, ఐక్యతపైదృష్టమైన అభిప్రాయముండనీ, నేడు కుల, ప్రాంతీయ తత్వాలు ప్రబలిపోతున్నాయనీ, నేడిక్కడ భారతీయ జాతీయ యువక సదస్సును ప్రారంభోత్సవం చేస్తూ, రవాణా శాఖ మంత్రి శ్రీ ఎ. ఆర్. వి. రావు ఉద్ఘాటించారు.

ఈ సదస్సు నేడు రెండు సమావేశాలు జరిపి, జవహర్‌లాల్ నెహ్రూ శిక్షణం ఆయన కార్యక్రమంపై చర్చించడం జరిగింది.

సోషలిస్టు దేశాలతో రుమేనియా సాన్నిహిత్యం

కమ్యూనిస్టుపార్టీ ప్రథమ కార్యదర్శి ఉద్ఘాటన

బుఖారెస్టు, నవంబరు 16

వార్సాసంధి రాజ్యాలతోనేగాక, సోషలిస్టు దేశాలన్నింటి సైన్యాలతోనూ, రుమేనియా సన్నిహితసహకారాన్ని అభివృద్ధిచేసుకోవాలని రుమేనియా కమ్యూనిస్టు పార్టీ ప్రథమ కార్యదర్శి నికోలస్ సియాసిస్కియు అన్నాడు.

ఫిరంగి దళాలతో ఉన్నతమైన నైపుణ్యాన్ని ప్రదర్శించి తనవర్గిన వారికి ప్రభుత్వం తరపున సత్కారాలు బహూకరిస్తూ ఆయన, క్షణక్షణం మారుతున్న వర్తమాన ప్రపంచ పరిస్థితుల్లో దేశం తన రక్షణశక్తిని అభివృద్ధి చేసుకోవటం ఎంతైనా అవసరమని అన్నాడు.

పశ్చిమ జర్మనీ అధ్యక్షపదవికి రక్షణ మంత్రి పోటీ

బాన్, నవంబరు 15

పశ్చిమజర్మనీ రక్షణమంత్రి గెర్‌హార్డ్ష్రోడర్ క్రిస్టియన్ డిమోక్రాట్స్ పార్టీ తరపున అధ్యక్షపదవికి పోటీ చేయాలని నిర్ణయించారు. క్రిస్టియన్ డెమోక్రాట్ యూనియన్, క్రిస్టియన్ సోషలిస్టు యూనియన్‌లు ఏకగ్రీవంగా నేడు ఆయనను ఎన్నిక చేశాయి.



తెలుగులో
వి. ఐ. లెనిన్ గ్రంథాలు

1. సోవియట్ సోషలిస్టు ప్రజాస్వామ్యం —వి ఐ లెనిన్ రు 1-80
2. మార్క్స్ - ఏంగెల్స్ - మార్క్సిజం ,, రు 2-70
3. మార్క్సిజంయొక్క చారిత్రకాభివృద్ధిలో కొన్ని విశిష్ట లక్షణాలు ,, రు 0-15
4. రాజ్యాంగ యంత్రం - విప్లవం ,, రు. 0-35
5. సోషలిస్టు భావశాస్త్రము, సంస్కృతి ,, రు 0-25
6. విప్లవ పదజాలం ,, రు. 1-20
7. లెనిన్‌గురించి ఆత్మబంధువుల స్మృతులు ,, రు. 1-80
8. రాజ్యాంగ యంత్రం ,, రు. 0-10

పోస్టేజి అదనం — ప్రచురణ.

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్. ఎబాయిలోకో, విజయవాడ-2
విశాలాంధ్ర బుక్ హౌస్, బుల్లాస్ బజార్, హైద్రాబాద్

ADMARK

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్ : టి. వెంకటేశ్వరరావు. ఎడిటర్: వేములపల్లి శ్రీకృష్ణ. ముద్రణ. స్వతంత్ర ఆర్టు ప్రింటర్స్, విజయవాడ-4.